# ఆత్మాభిమానం

రచన : శ్రీ డి. కృష్ణా.

పశ్చిమ కొండల్లో సూర్యుడు తల ముంచేస్తున్నాడు. అయినా ఆ దేహకాంతుల లోయల్లోనుండి మేఘాలపై ప్రతి బింబిస్తూనే వున్నవి ఎఱ్ఱటి కాంతులు.

పక్షులు కిలకిలా రావాలతో యిరువులకు వేగాన్ని పుంజుకుంటున్నాయి. చేలలో కెళ్ళిన పల్లెపడచులు కలుపు మోపులతో బారులు తీరివస్తున్నారు.

ఎఱ్ఱావు ఆత్రంగా వేగాన్ని పుంజుకుని పరిగెత్తడానికి మొదలెట్టింది. అయినా బుల్లిగాడు చేతిలోని పగ్గాన్ని వదల్లేదు. దాని వెనకాల్లే తడబడుతూ పరుగెత్తున్నాడు. ఊరు దగ్గరయ్యేసరికి మరింత ఆత్రంతో ఎఱ్ఱావు గుంజింది.

బుల్లిగాడు ముందరున్న ఊాయికి మెటికవిరిసి బొక్క బోర్లాపడ్డాడు. పల్లురాలకున్నా మోచేయి మోకాలు బాగా అరచేతి పడానగీసుక పోయింది.

బుల్లిగాడు ఏడుపు లంకించుకొని రాళ్ళతో భీరి భీరి వేస్తున్నాడు. రెండుమూడు రాళ్ళు డొక్కలోనే పడ్డాయి. ఆవు తిరిగి చూచి ఆ ఆత్రుతలో మరలా ఆ దెబ్బలు మరచిపోయింది. దూడకోసం కలవరం కామోసు!

ఎఱ్ఱావు యింటి ముంగిటకు పోయి 'అంబా' అంటు అరిసింది. వసారా మూల్లో మెత్తని గుడ్డ పీలికల తాడుతో కట్టేసిన దూడ అరిసింది. అమ్మాంటూ.

పద్మా చేస్తున్నపని అలా వదిలేసి పాల చెంబుతో ప్రత్యక్షమైంది.

ఎఱ్ఱావుని వసారాలోకి పట్టుకొచ్చింది. తవుడూ చింతగింజల పుటక ముందు వెట్టింది. అయినా ఎఱ్ఱావు ఎంతసేపు దూడ వేపే చూస్తూంది మధ్య మధ్య ఓ బొక్కెడుతింటూ. ఆత్రుతుగా గుంజుకుంటున్న దూడను ముద్దు పెట్టుకుంటూ ఆప్యాయంగా మెడతాడు విప్పేసింది.

దూడ జింక పిల్లలా గంతులేస్తూ పరిగెత్తింది అమ్మదగ్గరికి. ఎఱ్ఱావు తృప్తిగా చేపు యిడుస్తూంది. దూడ మరి మరి పొడుగు గుద్దుతూ తాగుతూంది. ఇది మరి పెంకిదిలా వుంది! నొప్పి లేదేమో పాపం! పద్మా అప్రయత్నంగా మనస్సులోనే నవ్వుకుంది. ఆనవ్వులో ఏం అంతరార్థమో మరి?...ఆవు దూడను మమతంతా కూడ దీసుకోని మెత్తగా వళ్ళంతా

---

వీడిపోతూందంటే ఎందుకా విచారం లైట్‌హౌస్‌కి - ఆది సహజమే అనుకో, కానీ క్రమంగా అలవాటుపడాలి! ఎన్నో నావలువస్తుంటాయి! పోతూంటాయి - లెక్కచేయక ధైర్యంగా, నిశ్చలంగా నిల్చోవాలి! కాని నావసంగతి కూడ ఆలోచించాలి. నావే నావ! ఎక్కడికో పోతూంటుంది. ప్రసిద్ధమైన ఒక ఓడరేవుకు అక్కడి కాంతి పుంజానికి దూరంగా - ఎలావుంటుంది దాని మనసు! ఎన్ని ఒడుదుడుకులున్నా సరే ఆ సాగరంలో అలా పయనించక తప్పదు! ఓడ రేవులో నిశ్చలంగా వుంటూ అక్కడి కాంతి పుంజాన్ని చూస్తూ ఆనందంగా గడపాలని దానికి మట్టుకు వుండదూ? పిచ్చిమూచీ! ఎందుకింతగా ఆలోచిస్తావు?, అసలు నీ ఆలోచనలే నీకు మనశ్శాంతి నివ్వటంలేదు. వాటిని కొంచెం ఎడంగా వుంచాలి మరి!'

(సశేషం)

సాకుతూంది ఎంతో ఆప్యాయంగా. ఆ మాతృత్వంలో తమిదీర పాలు త్రావుతూంది దూడ.

పద్మా తదేకంగా చూస్తుంది ఆ మాతృత్వం మమతను. ఆ... వెచ్చటి హాయి అన్నట్లుగా తృప్తిగా ఎర్రావు రెండు మంచి ముత్యాల్లాంటి అశ్రు బిందువులు దూడపై రాల్చింది. ఆ కన్నీటిలో ఎంత ప్రసన్నత ఎంత మమకారం! పద్మా కళ్ళల్లో అప్రయత్నంగా రెండు చుక్కలు ఆ గులాభి బుగ్గలపై జారాయి.

ఇంతలో దూడకు నోరు నొప్పి పుట్టింది కామోసు! కొంచెంసేపు అలానే నిల్చుంది. పాపం నాల్గుదినాలు కుర్రకుంక నొప్పి పుట్టదూ! మరి! ఇదిగో యిలారామ్మా! నేను కొంచెం పితుక్కుంటాను అ పైన అన్నీ నీవేగా! దూడను ప్రక్కన కట్టేయాలని చూసింది.

హు...హు అన్నట్టు మారంచేసి మొండికేసింది దూడ. ఇదిగో చూడమ్మా అంటు ముద్దుపెట్టుకొనిపక్కకు తీస్తుంటే పద్మా కాలు మీద అడుగు పెట్టింది. అబ్బా! మరి యింత పెంకిదవుతే ఎలా? కోపంగా చూచి మరోసారి ముద్దెట్టుకొంది పద్మా.

పాలధార చుయ్యి చుయ్యి మని సంగీతంలో పల్లవి అనుపల్లవిలా శబ్దం చేస్తుంది. నురుగులు వువ్వెత్తున లేస్తున్నాయి. పాలచెంబు నురుగులతో నిండిపోయింది.

చెంబు యింట్లో పెట్టొచ్చేసరికి దూడ అటు యిటు గుంజి తాడుకు మెలికపడి పడిపోయింది.

పరిగెత్తుకుంటూ వచ్చి దూడను విడిసి పెట్టింది. లోకమంటే ఏమో తేలియని నాలు నాల్గదూడని.

ఏయ్ పద్మా! పద్మా! చూశావటే దీనికేం పోగాల మొచ్చింది వాన్ని యిట్లా యీడ్చేసింది. ఓసీ! దీని దుంపతెగ పగలంతా తిండి లేకుండా వాడు కష్టపడి మేపకొస్తుంటే దీనికి బాగా పొగరెక్కి పోయింది.

వచ్చి రాకముందే చేతి లావుకర్రలో గబా గబా బాదేసింది సీతమ్మ. ఎర్రావు దెబ్బలకు తట్టుకోలేక తాడు గుంజుతూంది. మరీ నాలుగు బాది మంత్రాలు వల్లించి లోపలికి వెళ్లి పోయింది సీతమ్మ కొడుక్కి మందు రాయటానికి.

ఎర్రావు గాడంగా నిట్టూర్చి జల జలమని కన్నీరు రాల్చుతూంది. వాత లెగిరిన వంటి మీద చేత్తో నిమురుతూంటే పద్మా కూడా ఏడుపొచ్చింది.

దూడకేమి తెలియక కామోసు! కొంత సేపు బిక్కమొహం వేసి మళ్ళీ ఏమీ తెలినట్టుగా పాలు త్రాగుతూంది.

ఎర్రావు ఆనాటినుండి అదో విధంగా వుంటుంది. దాని పద్ధతులే మారిపోయాయి. సాయంత్రం మబ్బు లవుతున్నా యింటికి రాదు. ఊరికావలనున్న శివాలయం చుడుతూంటుందని నిన్ననే చెప్పాడు. ఏమిటి యీలా అయిపోతూంది? పద్మాకి దిక్కుతోచకుండా పోయింది.

ఈమధ్య సీతమ్మ అప్పు డప్పుడు ఏదో సాకుతో ఆపుతూ, కొడుతూండటం పరిపాటయి పోయింది.

అలా చేసినప్పుడల్లా ఎర్రావు కన్నీరు కార్చడం తప్ప మరేం చేయదు. దూడనికూడ అంత ఆప్యాయంగా చూడనట్టుంది.

(తరువాయి 19వ పేజీలో)

(10వ పేజీ తరువాయి)

పాలుకూడ యీ మధ్య సీనమ్మె పితక టంలో ఎక్కువే లేదని వున్నవి దూడతాగే స్తూందని చిరాకపడి దూడని ఆవుని చితక బాదుతూంది.

పద్మా ఆలోచిస్తూనే వుంది. యీమధ్య ఆవు ఎందుకిలా మార్పువచ్చిందని. ఆవుకికూడ మను ష్యుల్లా కోపతాపాలు, అభిమానం వుంటాయా? ...ఏమో? ఎందుకుండ కూడదు. మరీ ఆవుతే అవి వెలిబుచ్చవే?...యిలాంటి ఆలోచనలతో రోజు గడిపేది.

నిజంగా అలా కాకపోతే ఆవు ఎందుకిలా ప్రవర్తిస్తుంది. బహుశా తిట్టటంకూడ తెలుసు నేమో! ఎందుకు తెలియదు. తప్పకుండా తెలు స్తుంది. లేకపోతే మానవుడు వాటితో సేద్యం ఎలా చేయగలుగుతున్నాడు.

ఆ ఆలోచన స్ఫురించగానే పద్మాకళ్ళలో వేడిక నీళ్ళు సుళ్ళు తిరిగాయి. దాని చూపు ల్లోని, హృదయంలోని అంతరార్థం అర్థాల సంకేతాలు పరీక్షిస్తే నిజంగా దానికున్నంత అభిమానము, మమత, మనిషికి కూడా లేవేమో?!

ఆ వూహతో గభాగభా వసారాలోకి పరి గెత్తివచ్చింది. ఆవు కనబడట్లం లేదు. గాబ రాగ శివాలయం వేపు నడిచింది పద్మా.

ఆవు, దూడ ఆలయం ముందు పడుకో నున్నాయి-తమ భావాల్ని విప్పి చెప్పుకుంటూ.

ఎర్రావు కళ్ళలోనుండి సన్నటి కన్నీరు ధారాప్రవాహంలా కారుతూంది. చివికిపోయిన శరీరంలో ఎముకలు మూటకట్టినట్లుగా వుంది.

పద్మా ఏదో ఆప్యాయతతో ఆవును కౌగ లించుకుంది.

ఆవు ఏదో మూగగా పద్మా హృదయంతో మాట్లాడుతూంది. పద్మాలో ఓ వైపు వుత్సు కత మరోవైపు విచారము పొంగి పొరలు తున్నాయి.

పద్మా యింటికి వచ్చేసింది గభాగభా గూడుకట్టుకొన్న వూహాలలో.

మరునాడు ఎర్రావు కనిపించలేదు. పద్మాకు పిచ్చెత్తినట్లయింది. అయిన యిక కనుపించ దనుకుంది. నిన్నటి ఆ మూగభాషకు అర్థం యిదే కామోసు!

ప్రతిహృదయానికి మమత, సమానత, అభి మానం అనేవి సమపాళ్ళలో కాకున్న కొంత ఎక్కువ తక్కువున్నా పర్వాలేదు.

అవి ఒక్క మానవులకే పరిమితాలను కోవడం శుద్ధ పొరబాటు. ప్రతి హృదయమున జీవికి అవి అవసరం. అవి లేకుంటే ఏ జీవులు బ్రతుకలేవు. ఆఖరికి హృదయంలేని నల్ల రాళ్లు కూడా!

మానవుడైనా మమత అభిమానం లేకుండ వుంటాడేమో కాని, మిగతా ఏ జీవి ఆ సుధలేక పోతే బ్రతుకజాలవు.

నోరులేనంత మాత్రాన అవి బుద్ధిలేనివిగా భావించడం మన తెలిమి నితనాన్ని వ్యక్త పరుస్తుంది.

ఎర్రావు మమత, సమానత కోరింది. ఆ రెండూ శూన్యమై దాని గుండెల్లో నిత్యము బడ బాగ్ని శిఖాలు వేదించాయి. అభిమానంతో తన గుండెల్లో వేదననంతా దాచుకొంది. అర్థం

# ప్రణయజీవులు

రచన:
శ్రీమతి పతానేని శ్రీశైల భ్రమరాంబ

(గత సంచిక తరువాయి)

ఆ ఊళ్ళోయుండే పెద్దలు, ఆఫీసు ఉద్యోగులు పది మంది కల్సి శర్మను భవానీగారింటికి తీసుకొచ్చారు. భవనీగారి బంధువు అయిన ఒకాయన 'భవానమ్మగారూ!' అని పిల్చారు.

భవానివచ్చి తల్పుతీసి వీధులోయున్న అందర్నీ చూచింది. ఎందుకు వచ్చారో; ఏమిటో: అర్థంగాక విగ్రహంలా అల్లా నిల్చుంది.

'భవానమ్మగారూ! ఈయన శర్మగారనేవారు. మీ చిన్నతనంలో మీ తండ్రిగారింట్లో యుండేవారట, మిమ్మల్ని చూడాలని వచ్చారు. ఆవిడే భవానమ్మగారు.' అంటూ భవానీని శర్మకు, శర్మను భవానీకి ఒకరి కొకరు పరిచయంచేసి తన బాధ్యత తీర్చుకున్నాడు ఒకాయన. భవానీ ఏమీ మాట్లాడకుండా అల్లాగే శర్మముఖంలోకి చూస్తూంది.

'నన్ను గుర్తుపట్టలేదా భవానీ దేవీ? నేను శర్మను' అన్నాడు.

శర్మముఖంలోకి రెప్పవాల్చకుండా మౌనంగా చూస్తూనే యుంది భవాని, ఏమీ జవాబివ్వలేదు.

'భవానీ! ఇంకా నేను గుర్తుకురావడంలేదా? మీ యింట్లో చదువుకుంటూ మీ ఎదురింట్లో నేనూ అమ్మా కాపురం వుండేవాళ్ళం - మీ చెల్లెళ్లకు తమ్ముళ్లకు, కొన్నాళ్ళు నీకు, ప్రయివేటు మాస్టరుగాయుండే శర్మను. ఉగాది పండక్కు నువ్వుపుట్టింటికి, నేను మా అత్తగారింటికి వచ్చినప్పుడు మీయింటికి వచ్చా గుర్తుందా?' అన్నాడు శర్మ.

భవానీ అల్లాగే నోటమాటలేకుండా శిలా ప్రతిమలా నుంచుంది గుమ్మంలో. ఆమె జీవితం దశ వెనక్కు మళ్ళించి నాటి చరిత్రను ఆలోచించుకో సాగింది మనస్సులో పదేళ్ళక్రిందటి విషయం...ఆ స్నేహం తనేలా మర్చి పోయిందో కూడా యిప్పుడు తల్చుకుంటే ఆశ్చర్యం గానే యుంది ఆమెకు...శర్మ ముఖంలోకి బాగా పరీక్షగా చూచింది. ఆనాడు ఆతడు తన జ్ఞాపకార్థంగా ఏదైనా యిమ్మని యాచించి అడిగితే తన వ్రేలి ఉంగరం ఇచ్చింది...అంతే...మళ్ళీ ఈనాటికి తన జీవితంలో శర్మ ఇల్లా వస్తాడని ఎప్పుడూ వూహించుకోలేదు భవానీదేవి. ఆమె మెదడులో అన్నీ కదులుతున్నాయి...ఆ రోజులు - పదిసంవత్సరాల వెనకటి రోజులు - అవి తన జీవితంలో స్థిరత్వం ఏర్పడని క్రితం...మధురమయ దినాలని భ్రమపడ్డారోజులు...ఆ వెన్నెల రాత్రులు...నిద్రా ముద్రితమైన నిశీథ సమయంలో ఆతనితో షికార్లు... ఆ గాలివానరోజు...భవిష్యత్ ఏమిటో తేల్చుకోలేని అమాయిక సంతోషంతో నిండిన హృదయంతో గడిపిన కమ్మనిరోజులు...బీదరికానికి, ఆనందానికి లంకె లేదనే న్యాయాన్ని గ్రహించిన ఆ రోజుల్లో...ఎల్లా మర్చిపోగలిగింది తను మాత్రం...

శర్మ చాలా మంచివాడు. శర్మ చాలా అందమైన వాడు. శర్మ బాగాపాడ్తాడని. శర్మ నాటకాల్లో ఫస్టు ప్రయిజు తెచ్చుకుంటాడని, బి. ఎ. ఫస్టుక్లాసులో ప్యాసు అవుతాడని అందరూ అంటూ తెగ మెచ్చుకొంటూంటే సంతోషించిన రోజులవి...శర్మ మినహా తనకీలోకంలో ఎవ్వరూ తనవాళ్ళు కానట్లు భావించే రోజులవి... అబ్బా! ఆ రోజుల్లో ఎంతటి పిచ్చి పిచ్చి అభిప్రాయాలతో అల్లుకుపోయాం ఇద్దరూకూడా...జీవితం ఎంత వింతగా యుంటుంది? ఆనాడు తన హృదయాన్ని అర్పించిన తన శర్మ తనవాడు కాకపోగా; తాను భర్తకు అరాంగియై కాపురానికి వచ్చిన కొంతకాలం

---

చేసుకుంటారనుకొంది. కాని మిగిలింది నైరాశ్యే అందుకే యీ హృదయమున్న మనుష్యులకన్న నల్లరాయే మేలని శివాలయం ముందు తన హృదయాన్ని విప్పుకొంది!..,కాని ఏం జరిగిందో ఏమో! ?

ఏమైన ఎర్రావు యికరాదు. అది ఆత్మాభిమాని. అది మానవాతీతమైన మమతల గని అందుకే ఈ గాజుముక్కలలో రాణించలేక పోయింది. అందుకే ఎర్రావు వెళ్లి పోయింది. ఇక మరీ రాదు.